గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ సి. వి. నాగార్జున రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎం.ఎస్.కె.జైస్వాల్

సి. సి. ఎం. ఎ. ఎం. పి. నెం. 2031/2016

లో /మరియు

సివిల్ మిస్సిలైనియస్ అప్పీలు నెం. 139/2015

**తీర్పుః** (గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ సి. వి. నాగార్జున రెడ్డి చే వెలువరించబడినది)

హిందూ వివాహ చట్టము, 1955 లోని సెక్షన్ 13 (1) (ఐఎ) మరియు (ఐబి) కింద వివాహాన్ని రద్దు చేయాలని కోరుతూ పిటిషనరు దాఖలు చేసిన ఒ. పి. నెం. 36/ 2008 లో తేదీ.30-08-2014 న జారీ చేసిన కొట్టివేయబడిన తీర్పు వలన విఫలమైన పిటిషనరు వ్యధితుడై ఈ సివిల్ మిసిల్లెనియస్ అప్పీల్ దాఖలుచేసెను. అప్పీలుదారు రాజీ నమోదు కొరకు సి. ఎం. ఏ. ఎం. పి. నెం. 2031/2016 ను దాఖలు చేశారు, అప్పీలు పెండింగ్లో ఉన్నప్పుడు, ఇరు పక్షాలు ఒక అవగాహనతో ఉన్నారు, దాని ప్రకారం అప్పీలుదారు క్రూరత్వం యొక్క కారణాన్ని ఉపసంహరించుకొనుటకు షరతులు లేకుండా అంగీకరించారు మరియు ప్రతివాది విడిచిపెట్టడం ఆధారంగా విడాకులు మంజూరు చేయడానికి అంగీకరించారు. రూ. 9,00,000/- చొప్పున రెండు డిమాండ్ డ్రాఫ్టుల ద్వారా రూ.18,00,000/- లు శాశ్వత జీవన భృతిగా ప్రతివాదికి

చెల్లించడానికి కూడా అతను అంగీకరించినట్లు కూడా అతను పేర్కొనేను. ఈ దరఖాస్తుతో పాటు అందులోని 2 వ పెరాలో తెలిపిన (ఏ) నుండి (జి) వరకు షరతులు కలిగియున్న రాజీ మెమోను ఇరుపార్టీలు సంతకము చేసిన రాజీ మెమోను అతను దాఖలు చేసెను.

2. విచారణ సమయంలో , ఇరుపక్షాలు వ్యక్తిగతంగా హాజరైనారు, వారు తమ స్వేచ్ఛా మరియు సమ్మతితో తాము పైన పేర్కొన్న రాజీ మెమోరాండమ్ చేసుకొన్నారని మరియు అప్పీలుదారు నుండి రెండు డిమాండ్ డ్రాఫ్టలను ప్రతివాది అందుకున్నారని కోర్టుకు తెలియజేశారు.

3. సీనియర్ సివిల్ జడ్జి నిర్మల్ జారీ చేసిన ఓ. పి. నెం. 36 / 2008లోని , 30.08.2014 నాటి తీర్పు మరియు డిక్రీ లు రద్దుచేయబడినవి మరియు విడిచిపెట్టడం అనే ఒకే ఆధారంగా ఇరు పార్టీల మధ్య వివాహమును రద్దుచేస్తూ ఓ.పి.నెం.36/2008 లో డిక్రీ జారీ చేయబడినది. పైన పేర్కొన్న వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని, సి.ఎం.ఏ.ఎం.పి.నెం.2031/2016 మరియు సి.ఎం.ఏ నెం.139/2015 ను అనుమతించడమైనది.

4. పైన పేర్కొన్న రాజీ మెమోరాండం ప్రకారం రిజిస్ట్రీ డ్రాఫ్ట్ డిక్రీని రూపొందించవలేను.

5. ముందస్తు విచారణను కోరుతూ అప్పీలుదారు దాఖలు చేసిన సి. ఎం. ఎ. ఎం. పి. నెం. 296/2015 *మరియు సి.ఎం.ఏ.* ను అనుమతించిన నేపథ్యంలో, ఈ అప్పీలును నిష్ఫలమైనదిగా కొట్టివేయబడినది.

సి.వి.నాగార్జున రెడ్డి, న్యాయమూర్తి

ఏం.ఎస్.కె.జైస్వాల్, న్యాయమూర్తి

22 డిసెంబర్, 2016